# హాలీడే

యర్రమిల్లి విజయలక్ష్మి

ఉన్నట్లుండి ఆఫీసులో కలకలం చెలరేగింది. పన్నెండు గంటల సమయం. మంచి రద్దీవేళ. వచ్చే పోయే ఖాతాదార్లతో ఆఫీసంతా గందరగోళంగా వుంది. అందరికీ చేతినిండా పని.. ఊపిరి సలపని పని... పక్క బల్ల దగ్గర చేరి రాజకీయాలు ముచ్చటించుకోవటానికి కానీ – బయటికి పోయి ఒక దమ్ము లాగి సేదతీరిరావటానికి కానీ అనుమతించని బిజీ అవర్.

"విశ్వపతిగారూ... ఫోన్ తీసుకోండి" అన్నాడు ఆఫీసర్. వంచిన తల ఎత్తకుండా బ్రిస్క్‌గా పని చేసుకుంటున్న విశ్వపతి డిస్టర్బ్ అయ్యాడు. పనినాపి వెళ్ళి ఫోను తీసుకుని అవతలివాళ్ళతో మాట్లాడాడు.

"ఏమిటి గురూ... ఎవరు?!" అడిగాడు శేఖర్. మళ్ళీ తన సీట్లోకి హడావిడిగా పోతున్న విశ్వపతి "హరి..." అని విషయం కూడా చల్లగా ఊదాడు.

హరిప్రసాద్ అనబడే ఫ్రెండ్ దగ్గర్నించి విశ్వపతికి వచ్చిన ఫోన్ కాల్ సారాంశం విని "ఆ..." అంటూ ఉలిక్కిపడ్డాడు శేఖర్.

''ఎంత మంచి మంచి శుభవార్త చెప్పావు గూరూ! అయితే రేపు మనకి ఆటవిడుపన్న మాట. నవనీతం ఊళ్ళో వుందో లేదో కనుక్కోవాలి... కరుణాకరానికి రింగ్‌చేసి 'సరుకు' అరేంజి చెయ్యమని చెప్పాలి వెంటనే... మళ్ళీ ఆలస్యమైతే వాడు దొరకడు. ఇటువంటి ఛాన్సు ఎప్పుడోగాని తగల్దు. ఖుషీ ఖుషీగా గడిపెయ్యాలి. ఈ మధ్య సెలవలన్నీ అయిపోయి ఆఫీసు, ఇల్లు – ఇల్లు, ఆఫీసుగా మరీ ఎండగట్టుకుపోతున్నా.." ఆలోచిస్తూనే చకచక రెండు నిమిషాల్లో తన ఎదురుగా వున్న కస్టమర్ని డిస్పోజ్ చేశాడు శేఖర్.

"గురూ... రేపు మనం సెలబ్రేట్ చేసుకుంటున్నాం.." అన్నాడు తన బెస్ట్ ఫ్రెండ్ దివకర్ దగ్గరకు వెళ్ళి నవ్వుతూ.

"ఏమిటి... విశేషం... బర్త్‌డేనా... మ్యారేజ్ డేనా...?" దివకర్ చేస్తున్న పని ఆపి అడిగాడు.

"గిట్టిన రోజోయ్..." అని నవ్వి "సరేకాని, ఓ వంద కొట్టు.!. అడ్వాన్సిస్తే కాని... పంపడు వాడు 'సరుకు' " తమాషాగా అన్నాడు శేఖర్ రహస్యంగా.

'సరుకు' అన్న మాట చెవిన పడగానే టక్కున పర్సు తీసి ఫెళఫెళలాడుతున్న వంద కాగితం శేఖర్ చేతిలో పెట్టాడు దివకర్.

"అవునుకాని... మోహన్‌కి చెప్పావా?... రాజేంద్రకి కూడా చెప్పు... లేకపోతే ఏడుస్తాడు గురుడు... బస్.. మన నలుగురం చాలు గురూ... పదిమందినీ పోగుచేస్తే లేనిపోని గోల... అసలే రోజులు బాగాలేవు... ఏమంటావ్..." సలహా చెప్పాడు దివకర్.

"– సమస్యే లేదు బ్రదర్... క్రితంసారి గార్డెన్ పార్టీకి నాకు పడింది బాండ్... కుడితి తాగినట్టు తాగి పొట్టలు పగిలేలా తందూరీ మెక్కారు. వాళ్ళని పిలిచే ప్రశ్నే లేదు... సరే త్వరగా పనికానియ్యి. నేను వాళ్ళకీ చెప్పి వస్తాను. కాస్త నా సీటు పని కూడా లాగించెయ్యి. మళ్ళీ 'గురుడు' ఏడుస్తాడు. అరేంజ్‌మెంట్స్ చూడాలిగా... సరేకాని బాస్... ఫిష్ ఫ్రై చెప్తాను..."

ఫిష్ ఫ్రై అనేసరికి దివకర్ ముఖం వెలిగిపోయింది... అందుకే తనకి శేఖరంటే ఇష్టం. 'ఏం చేసినా గ్రాండ్‌గా చేస్తాడు. ఖర్చు గురించి ఆలోచించడు' అనుకుని "సరే నువ్వు పో గురూ!" అన్నాడు.

శేఖర్ ఉల్లాసంగా కీ చైన్ ఊపుకుంటూ వెళ్ళిపోయాడు. దివకర్ లేచి శేఖర్ సెక్షన్‌లోకి వెళ్ళాడు... అక్కడ ఆఫీసర్ శేఖర్ ఏమయ్యాడోనని అప్పడే దేవుళ్ళాడుతున్నాడు.. అర్జెంట్‌గా కబురొస్తే బయటికెళ్ళాడు గురూ...



## ''అందగత్తె''

ఓహో నా పెళ్ళంట చిత్రంలో 'హరీష్' ఆడ గెటప్‌లో భలే అందంగా కనిపించాడు. ఇదివరలో ఆడవేషాలు వేసిన నరేష్, రాజేంద్ర ప్రసాద్‌ల కన్నా హరీష్ అచ్చుగుద్దినట్టు ఆడపిల్లలా వుండటంతో చాలామంది హీరోగా కన్నా హీరోయిన్‌గానే బాగుంటావన్నారు హరీష్‌ని. అంతేకాదు హిందీ చిత్రాలలో కూడా హరీష్‌కి ఇహ కథానాయిక వేషాలకు ఆఫర్లు రావచ్చు. కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నాడు వెనకటికో సినిమా కవి! కొంపదీసి 'హరీష్' సెక్స్ మార్పిడి చేయించుకుని నిజంగానే ఆడపిల్లయిపోతే 'డిమాండు'కు తట్టుకోవడం కష్టమే. నిర్మాత రామానాయుడు, దర్శకశిల్పి జంధ్యాల ఎంత ప్రోబ్లమ్ క్రియేట్ చేశారండీ ... హరీష్‌కు ఆడవేషం కట్టి...!



- న్యూస్‌నెట్‌వర్క్

కాస్త చూసుకో గురూ" అన్నాడు.

'సరే'నని గొణుక్కుంటూ శేఖర్ వదిలిపోయిన పని దేవుకుంటున్నాడు ఆఫీసర్.

ఈలోగా వార్త ఆఫీసులో మరికొందరికి పాకింది. "–అమ్మయ్య... అదృష్టం కలిసొచ్చింది. సాయంత్రం క్లాత్ మార్కెట్‌కి వెడదామోయ్... పిల్లలకి పండక్కి బట్టలు తియ్యాలి. ఇవ్వడిస్తే కాని టైలర్ టైంకి ఇయ్యడు" బుట్టలాటి హ్యాండ్ బ్యాగ్‌లో క్రిందా మీదా అరల్లో వున్న నోట్లన్నీ కుమ్మరించి లెక్కపెట్టుకుంటూ అంది లలిత.

"రేపు ఎటూ సెలవే కనుక ఈ రోజు షాపింగ్ పూర్తిచేసుకుంటే – రేపు ఇంట్లో పనులు చూసుకోవచ్చు... ఏమిటో పార్వతీ! ఈ మధ్య పబ్లిక్ హాలీడేస్ బాగా తగ్గించేసారు. క్యాజువల్ లీవ్ డిసెంబరు వరకూ వుంటుందా? ఫస్ట్ క్వార్టర్‌లోనే అయిపోతాయి. ఎరన్డ్ లీవ్, సిక్ లీవ్ వాడబుద్ధి కాదు –" అంది సురేఖ ముంజేతి వరకూ బరువుగా వ్రేలాడుతున్న బంగారు గాజులు సవరించుకుంటూ.

"మరే, ఇంకా పని పూర్తిచేసో చెయ్యకో 'ఎల్లాగో మంచి చేసుకుని' మూడింటికే పోతున్నాం కనుక సరిపోతోంది కాని లేకపోతే పిల్లల పని – ఇంటిపని ... ఎంత కష్టం..." అంది లలిత.

" – నీ పని ఇంకా నయం... మీ అత్తగారు వాళ్ళు వున్నారు... నా గతి చూడు. ఇద్దరు ఎవరి త్రోవన వాళ్ళు వచ్చేస్తామా. బాబుని పనిపిల్లకు వదలాలి. అదెలా చూస్తుందోనని దిగులు... మనసంతా వాడిమీదే వుంటుంది".. వళిని.

"అందుకేనోయ్... లేడీ ఎంప్లాయీస్ అందరం కలిసి ఒక అర్జీ పెట్టుకుందామంటాము. మనకి సెపరేట్ వర్కింగ్ అవర్స్ కావాలని. 12 టు 3 అని. కానీ మనవాళ్ళెవరూ కలిసిరారు కదా" లలిత నిష్ఠూరంగా అంది.

"మనం కూడా మిగతావాళ్ళలా జీతం తీసుకుంటున్నాం... అది జరిగేది కాదులే లలితా..."

"మరే... ఎల్లాగో పర్మిషన్లు తీసుకుని పోతూనే వున్నాం కదా... ఇలా అర్థంలేని అర్జీలు పెట్టుకుంటే అసలుకే మోసం వస్తుంది."

మొత్తానికందరూ పని త్వరగా చేసుకుని మూకుమ్మడిగా మూడింటికే వెళ్ళాలని నిర్ణయించుకున్నారు.

తెల్లారి అనుకోని సెలవు వస్తుందని అందరికీ తెలిసిపోయింది. అయాచితంగా ఒక రోజు సెలవు వస్తున్నదంటే ఎవరికి మాత్రం ఆనందంగా వుండదు? అందరూ తలోరకంగా సంతోషపడ్డారు. తమ వంతు ధర్మంగా ఇతర శాఖల్లో పని చేస్తున్న మిత్రులకు ఫోన్లు చేసి 'శుభవార్త' తెలియజేశారు. ఇక అన్ని రకాల ప్రణాళికలు నిర్ణయించుకుని అడిషనల్‌గా వచ్చిన హాలీడేని ఎలా సద్వినియోగం చేసుకోవాలని ఉబలాట పడిపోతున్నారు. అసలు కంటే వడ్డీ ముద్దని 12 కాజువల్ లీవులు, 30 ఎర్న్‌డ్ లీవు, సిక్ లీవులు... ఇవికాక పండగలనీ, పబ్బాలని పబ్లిక్ హాలీడేస్, ఆదివారాలు ఎన్ని వున్నా ఇలాంటి ఆకస్మిక సెలవులే అందరికీ మరీ ముహాముద్దు.

పార్టీకి అరేంజ్‌మెంట్స్ చేస్తూనే మధ్యలో రెండు, మూడుసార్లు శేఖర్ ఫోన్ చేసాడు ఫ్రెండ్స్‌కి. "ఏం గురూ... మెసేజ్ వచ్చిందా" అంటూ.

స్టాఫ్‌లో కొందరు ముఖ్యులు మేనేజర్ క్యాబిన్‌లోకి వెళ్ళారు "మీరు ఎస్.బి.ఐ.కి ఫోన్ చేసి వాళ్ళకేమన్నా మెసేజ్ వచ్చిందేమో అడగండి. రెండు కావస్తోంది. విషయం తెలియటంలేదు..." అన్నారు.

"– ఇందాక వాళ్ళే మనల్ని అడిగారు... వాళ్ళకి ఇంకా ఏమీ వచ్చినట్టు లేదు. అయినా అడిగిమాద్దాం వుండండి...!" అని ఆయన ఎస్.బి.ఐ.కి రింగ్ చేసాడు. అట్నించి వాళ్ళకింకా ఏమీ తెలియదని రిప్లై వచ్చింది.

కొందరు న్యూస్ వినటానికి వెళ్ళారు – కొందరు టి.వి. కోసం ఫ్రెండ్స్ ఇళ్ళకి – దగ్గర్లో వున్న కొలీగ్స్ ఇళ్ళకి వెళ్ళారు.

మొత్తానికి రేపు సెలవన్న విషయం అందర్లో స్ప్రెడై – ఎక్కడలేని అవసరాలు ఒక్కసారిగా గుర్తొచ్చి కస్టమర్స్ తండోపతండాలుగా వస్తున్నారు. ఈ గందరగోళంలో ఏ సీట్లోనూ – ఏ పనీ చేసే నాథుడు లేక, వున్న ఇద్దరు ముగ్గురు ఆఫీసర్లు చేతులూ, కాళ్ళూ విరుచుకుంటున్నారు.

సమయం గడుస్తున్నకొద్దీ అందరిలో ఉత్కంఠ పెరిగిపోతోంది. ప్రాంతీయ కార్యాలయం నుంచి రావలసిన 'హాలీడే డిక్లరేషన్' కోసం క్షణమో యుగంగా వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

"పోయిన మాట మాత్రం నిజం గురూ... బి.బి.సి.లో చెప్పారట! ఈ పాటికి మరి మెసేజ్ రావల్సిందే..."

– "రేడియోలోనూ, టి.వి.లోనూ కూడా ఏమీ చెప్పలేదు గురూ" అందరూ సందిగ్ధంలో పడిపోయారు. అఫీషియల్ మెసేజ్ ఎంతకూ రాకపోవడంతో రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు.

పుణ్యకాలం దాటిపోయింది. ఐదు దాటిపోయింది. ఆడవాళ్ళందరూ ఇంతసేపూ మెసేజ్ కన్‌ఫమ్ చేసుకోవటానికి కూర్చున్నారు. ఇక అనవసరమని లేచి బ్యాగ్‌లు భుజాన తగిలించుకున్నారు.

"రేపు రావాలా... వద్దా" మేనేజర్ చుట్టూ చేరి సంశయం వ్యక్తపరిచారు. ఆయనకూ ఏం చెప్పాలో తోచలేదు.

"... ఇదేదో గాలి వార్తలా వుంది. ఎందుకు స్ప్రెడ్‌చేశారో మనకు తెలియదు. అదే నిజమైతే వార్తల్లో ఎందుకు రాదు?... 'ఫలానా ఆయన పోయాడని విన్నాం... నిజమా... కాదా... అవుతే ఇంకా ఎందుకు హాలీడే డిక్లేర్ చెయ్యలేదు' అని అడగడం చాలా విచారకరమైన విషయం... అందరూ రేపు మామూలుగా ఆఫీసుకు రండి... పనులున్నవాళ్ళు సెలవు పెట్టుకోండి.." అనేసి ఫైళ్ళలో తలదూర్చుకున్నాడు.

'ఒక ప్రముఖ వ్యక్తి చనిపోతే సంతాప సూచకంగా ఇచ్చే సెలవు కోసం... ఇంత ఆరాటమా' అనుకున్నాడాయన మనసులో – నానాటికీ దిగజారిపోతున్న సున్నితమైన మానవ విలువల వికృత రూపం నిశ్శబ్దంగానే వ్యక్తీకరింపబడిన కొందరి నిరుత్సాహంలో ప్రతిబింబించగా!